www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -93 బుధవారం2 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## కేసీఆర్ సంతకాలే

# మరణ శాసనం..

### తెలంగాణ జలాల విషయంలో వెనక్కి తగ్గేది లేదు: రేవంత్ రెడ్డి

- ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్
- గత పదేళ్లలో కేసీఆర్, హరీశ్ రావులే రాష్ట్రానికి నష్టం చేశారని ఆరోపణ
- 2015 నాటి ఒప్పందమే తెలంగాణకు మరణశాసనంగా మారిందని తీవ్ర విమర్శ
- రాష్ట్ర నీటి హక్కుల కోసం రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని వెల్లడి
- ఏపీ ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటుంటే తెలంగాణ ప్రాజెక్టులు పట్టించుకోలేదని వ్యాఖ్య




**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు 2015లో చేసిన సంతకాలే తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనంగా మారాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర జలాల విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని, తెలంగాణ హక్కుల సాధన కోసం రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల' అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

## కార్యకర్తల త్యాగం వల్లే

# ఈ స్థాయికి...

### కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి

బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు




**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. s

మిగతావి 2లో

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

# ఇప్పిస్తాం

ప్రమాదస్థలిని పరిశీలించి....

అధికారులతో సిఎం సమీక్ష





## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

- దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై

మిగతావి 2లో

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో

# ప్రైవేటుకు ప్రోత్సాహం

- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినెట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,జూలై 1 ప్రజావినికిడి,** పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక

మిగతావి 2లో

# బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా చేసాం: హరీష్ రావు



**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** :ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో కాంగ్రెస్‌ను మొద్దు నిద్ర లేపింది బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరుగని పోరాటం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. గోదావరిలో 1000 టిఎంసిలు, కృష్ణాలో 500 టిఎంసిలు చాలు అని చెప్పిన రేవంత్‌కు.. మిగులు జలాల్లోనూ తెలంగాణకు వాటా ఉంటుందని జ్ఞానోదయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. అవే పాత అబద్దాలు ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఇప్పటికీ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నిం చారు. చంద్రబాబు పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా..? అని నిలదీ శారు. జిడబ్లూడిటి అవార్డు ప్రకారం, సిడబ్లూసి అనుమతి పొందకుండా ఈఏసీ అనుమతి ఇవ్వదు అని తెలిపారు. ఎపి అనుమతుల కోసం సిడబ్లూసికి వెళ్లే కంటే ముందే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలనే సోయి కూడా లేదు రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. కనీస అవగాహన లేని వ్యక్తులు నీటి పారుదల శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రస్తావనే

మిగతావి 2లో



## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

- గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి

**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్ లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన

మిగతావి 2లో

## ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు



## తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా

# సమాయత్తం

- సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ
- లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన



**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మిషన్ కర్మయోగి' అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారిలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు,

మిగతావి 2లో

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇప్పిస్తాం

**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** తొలగిస్తున్న కొద్దీ కార్మికులు, సిబ్బంది మృతదేహాలు వెలికి వస్తూనే ఉన్నాయి. ప్రమాదంలో 36 మంది మరణించినట్టు మంగళవారం సాయంత్రం అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు 14 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారిని గుర్తించాల్సి ఉన్నది. మరోవైపు, తమ వారు బతికున్నారో, లేదో తెలియక బాధిత కుటుంబ సభ్యులు నరకం అనుభవిస్తున్నారు. మృతుల్లో ఎక్కువమంది బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారే. **అంతకంతకూ పెరిగిన సంఖ్య...** సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగూ వచ్చింది. ఇప్పటి వరకు 51మంది మృతి చెందినట్టు తెలిసింది. ప్రభుత్వం నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నది. సోమవారం ప్రమాదం జరగడానికి ముందు మొదటి షిఫ్టుకు 143 మంది కార్మికులు హాజరయ్యారు. వీరిలో కార్మికులతోపాటు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది కూడా ఉన్నారు. వారు విధుల్లో ఉండగా ఉదయం 9.18 గంటల ప్రాంతంలో కంపెనీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. పేలుడుతో ప్రొడక్షన్ ప్రాంతం, ల్యాబ్స్ ఇతర భవనాలు కూలిపోయాయి. పేలుడు ధాటికి పక్కనే ఉన్న మూడంతస్తుల అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో తొలిరోజున 12 మంది మృతి చెందినట్టు అధికారులు ప్రకటించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు పెద్ద సంఖ్యలో మృతదేహాలను వెలికితీశాయి. ఇప్పటి వరకు 51 మంది చనిపోయినట్టు తెలుస్తున్నా, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నదని అక్కడి పరిస్థితులను బట్టి తెలుస్తున్నది. వేర్వేరు దవాఖానల్లో 34 మంది చికిత్స పొందుతున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం సిగాచి పరిశ్రమను సందర్శించి ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పటాన్‌చెరు దవాఖానలో క్షతగ్రాతులను, బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సిగాచి పరిశ్రమను సందర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని జాన్‌వెస్లీ ఆరోపించారు. **మృతుల్లో ఆరుగురు తెలుగువారు..** ప్రమాదంలో మృతి చెందిన వారిలో 14 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో ఆరుగురు తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. జీవీ నాగేశ్వర్‌రావు(మంచిర్యాల), నిఖిల్‌కుమార్(కడప), పోలిశెట్టి ప్రసన్న(తూర్పుగోదావరి), బోరిగుట్ట హేమచందర్ (వేటువంక,చిత్తూరు), శ్రీరమ్య(కడప), దాసరి సునీల్‌కుమార్ (ప్రకాశం) ఉన్నారు. వీరి మృతదేహాలు కుటుంబసభ్యులకు అప్పగించారు. అలాగే, నాగజిత్ తివారి(ఒడిశా), శశిభూషణ్ అలియాస్ అభిషేక్‌కుమార్(బీహార్), జగన్‌మోహన్(ఒడిశా), రాంసింగ్ రాజ్‌బార్(నగరా,ఉత్తర్‌ప్రదేశ్), రుక్సానా ఖాతూన్(బీహార్), నిఖిల్‌కుమార్‌రెడ్డి(కడప), మనోజ్‌రౌత్(యూపీ), డోలా గోవింద్ సాహు(ఒడిశా), రాజ్‌కుమార్(బీహార్) మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. **డీఎన్ఏ శాంపుల్స్ సేకరణ...** సిగాచి ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలు 70 నుంచి 90 శాతం కాలిపోవడంతో వాటి గుర్తింపు అధికారులకు సవాలుగా మారింది. దీంతో డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను గుర్తించాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో ఉన్న 23 మృతదేహాల నుంచి హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ల్యాబరేటరీ సిబ్బంది డీఎన్ఏ శాంపిల్స్ సేకరించారు. బాధిత కుటుంబాల శాంపిల్స్‌ను సైతం తీసుకున్నారు. ఫలితాలు వచ్చేందుకు రెండు రోజులు పట్టే అవకాశం ఉన్నది. **జాడలేని కంపెనీ యాజమాన్యం...** సిగాచి పరిశ్రమలో అతిపెద్ద ప్రమాదం జరిగి పెద్ద సంఖ్యలో కార్మికులు మృతి చెందినా కంపెనీ ప్రతినిధులు ఎవరూ సంఘటన స్థలానికి రాలేదు. దీంతో కంపెనీ ప్రతినిధులు తీరుపై అటు అధికారులు ఇటు బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కంపెనీ ప్రతినిధుల గురించి ఆరా తీయగా ఎవరూ రాలేదని అధికారులు సమాచారం చెప్పారు. దీంతో కంపెనీ తీరుపై సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. 594 మండలా ల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

## బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

రాని బనకచర్ల ప్రాజెక్టు, ఇప్పుడు ఎవరి అండ చూసుకొని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మౌనంగా ఉంటూ అందిస్తున్న సహకారం వల్లనే కదా బనకచర్ల వ్యవహారం ఇక్కడి దాకా వచ్చింది అని నిలదీశారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే, లెక్కకు మించి అబద్దాలు ప్రచారం చేస్తూ.. బిఆర్ఎస్‌పై చేస్తున్న రేవంత్‌రెడ్డి క్షుద్ర రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, ఆయన తెలంగాణ వ్యతిరేక విధానాలను అసహ్యించుకుంటున్నదని పేర్కొన్నారు.

## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు.దాదాపు అర్థ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజనంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు

### - యూరియా కోసం రైతుల పడిగాపులు: కెటిఆర్

**హైదరాబాద్,జూలై 1 ప్రజావినికిడి,** ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ఆనాటి రోజులు తిరిగి తెచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.యూరియా కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో రైతులు, మహిళలు బారులు తీరారని పేర్కొన్నారు. ఈ మేరకు యూరియా కోసం వందలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్న వీడియోను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.మ ఇళ్లు కూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తి నోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం అత్యంత దుర్మార్గం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కొడంగల్లో రెడ్డికుంటని పూడ్చి మహల్ కట్టవచ్చు, ఆయన అన్న తిరుపతి రెడ్డికి దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో ఇల్లు ఉండవచ్చు, రెవిన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలసులు కట్టవచ్చు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చెరువు నడుమ గెస్ట్ హౌస్ కట్టవచ్చు, కేవీపీ లాంటి పెద్దలు చెరువు బఫర్‌లో గెస్ట్ హౌసులు కట్టుకోవచ్చు?పెద్ద బిల్డర్లు సిఎంకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్స్ కట్టుకోవచ్చు, కానీ సిఎం రేవంత్‌రెడ్డికి, హైడ్రాకు ఇవేవి కనబడవు అని మండిపడ్డారు. బుల్డోడర్‌రాజ్, కాంగ్రెస్ ఫెయిల్డ్ తెలంగాణ హ్యాష్ ట్యాగ్‌తో కెటిఆర్ ట్వీట్ చేశారు.



## ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి...

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఎఎ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమ కుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

## తెలంగాణ రైజింగ్ - 2047 ' లక్ష్యం దిశగా సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యిందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనర చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కేసీఆర్ సంతకాలే మరణ శాసనం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం2 జులై 2025



# డాక్టర్ సాయి సంయుక్తకు సన్మానం

**ప్రజావినికిడి, (మల్కాజిగిరి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భముగా మేడ్చల్-మల్కాజిగిరి లోని పి.హెచ్.సి. మల్కాజిగిరి పరిధిలోని వల్వర్ నగర్ బస్తీ దావాఖాన మెడికల్ ఆఫీసర్ సాయి సంయుక్తకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ప్రజలకు అందుబాటు లో రక్త పరిక్షలు,అన్ని వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ సాయి తెలిపారు.సెగ్గం తులసి స్టాఫ్ నర్సు,మెతుకు ఉప్పలయ్య సపోర్టింగ్ స్టాఫ్,రమణి కుమారి, ఎం.పిహెచ్.ఎ,ఆశ వర్కర్లు విజయిని, జయంతి,అంకమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గోల్నాకలో డ్రైనేజ్ క్లిన్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్) :** గత నెల రోజుల నుండీ గోల్నాకలో డ్రైనేజ్ నిండి మురగు నీళ్ల వాసన రావడంతో నేడు గోల్నాక డివిజన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఫరీదుద్దీన్ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ను పిలిపించి శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి ఇక్కడ మురికి వాసన రావడంతో దోమల బడిద ఎక్కువైందని అన్నారు.దీంతో ఏఈ రోహిత్ కు ఫిర్యాదు చేయడంతో తాను తక్షణమే స్పందించి శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ పవన్ కుమార్..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** మంగళవారంరోజు మారుతి నగర్ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం అమ్మవారినీ దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు అశ్విన్ సింగ్,వెంకట్ రెడ్డి,తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నా రెడ్డి నగర్ లో పర్యటించిన
# కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**అంబర్ పెట్ డివిజన్ చెన్నారెడ్డి నగర్ లో పర్యటించిన అంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక ప్రజలతో కలిసి నూతనంగా నిర్మించనున్న రహదారి పనులను పరిశీలించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరలోనే బోనాల పండుగ ఉన్నది కావున రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,నాయకులు సంతోష్ చారి,స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్,ఇరిగేషన్,ఇంజనీరింగ్ అధికారులచే కలిసి పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(నాగోల్):**
మంగళవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ నందు వాటర్ వర్క్స్,ఇరిగేషన్,ఇంజనీరింగ్ అధికారులచే కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ అలాగే రోడ్ల సమస్యల గురించి సుధీర్ రెడ్డి వివరించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో పై నుండి వచ్చే వరదనీటి సమస్యల కోసం ఇట్టి కాలనీ గుండా బాక్స్ డ్రైన్స్ వేయడం జరిగింది అని తెలిపారు.ఇట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణం వల్ల ఇట్టి కాలనీ మునిగిపోయే ప్రమాదం నుంచి తప్పించబడింది.దీనికి అనుగుణంగా బండ్లగూడా చెరువు తూములను ఎర్పాటు చేయడం వల్ల మీద నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నాలాల



ద్వారా మూసికి పంపడం జరుగుతుంది.కానీ ఇక్కడ డ్రైనేజీ సమస్యలు ఏర్పడడం జరిగింది.దానిలో అక్కడికి వచ్చిన అధికారులచే మాట్లాడుతూ,ఇట్టి కాలనీ సాసర్ వల్ల ఉండడం వల్ల ఎడమవైపు ఉన్న ఇండ్లకు,కుడివైపు ఉన్న ఇండ్లలోకి డ్రైన్స్ నీరు రావడం జరుగుతున్న నేపథ్యంలో నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల్లో సరిఅగు ఎత్తుపల్లాలు చూసుకొని నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టలని ఆదేశించారు.అలాగే ఇట్టి డ్రైన్స్ పనులు పూర్తి అయ్యాక నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అలాగే చెరువు నందు పేరుకుపోయిన సిల్ట్ తీయాలని అధికారులను ఆదేశించారు.ఇట్టి పనులు యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ పనుల్లో భాగంగా ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు రమేష్ బాబు,శ్రీనివాస్ రెడ్డి,కనకయ్య,సతీశ్ మరియు కాలనీవాసులు నర్సింహాచారి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

### అర్హమైన అన్నింటికి సానుకూల పరిష్కారం..భూభారతి పోర్టల్ లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి..

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్ గా భూభారతి పోర్టల్లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ఇందులో 8,27,230 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు.
రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ఈ చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు.సర్వే నెంబర్లలో లోపాలు పిపిబి,ఆర్వోఆర్, నాలా,ఆర్.ఎస్.ఆర్ సవరణ,అప్పీల్స్, కోర్టుకేసులు, పోడుభూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.
ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్ మూలంగా తెలంగాణ ప్రజానీకం ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొన్నసమస్యలు కళ్లకుకట్టినట్లు కనబడుతున్నాయన్నారు.గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్ధ పూరితమైన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామని ప్రకటించారు.కింది నుంచి పై స్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అంకితభావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు.

# నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్రభుత్వ భూమిని భూకబ్జాకు యత్నం..

### గ్రామస్తుల ఐక్యత తో చివరకు ధర్మమే అంతిమ విజయం.. మాజీ సర్పంచ్లు యాటకారి సిద్దేశ్వర్, దండు ఇస్తారి..





**ప్రజావినికిడి, (శంషాబాద్):జులై 01,**
ఎప్పటికైనా అంతిమంగ ధర్మమే విజయం సాధిస్తుందని సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ లు, యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్,దండు ఇస్తారిలు అన్నారు. శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 129,142 లో 26 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలో బోడవాని కుంట శిఖం ఎస్టిఎల్ 14:30 ఎకరాలు ఉండగా దాని తర్వాత 2007 సంవత్సరంలో నాటి ప్రభుత్వం సుల్తాన్ పల్లి గ్రామం లో ఇందులోని పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్ల కోసం 100 మందికి పట్టాలు అప్పటి ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఇచ్చాడు కానీ పొజిషన్ ఇవ్వక పోవడంతో అప్పటి నుండి స్థలం కలిగానే ఉండిపోయింది.ఇక కలిగ ఉండిపోయింది,భూముల రెట్లు పెరిగిపోవడంతో అదె గ్రామానికి చెందిన నాయకుడు శంషాబాద్ కి చెందిన మరో ఇద్దరు ఒక వ్యాపారి ఒక రాజకీయ పలుకు బడి కలిగిన వ్యక్తితో పాటు మరో వ్యక్తి నలుగురు కలిసి తప్పుడు పాస్ బుక్కులు సృష్టించి ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫేక్ రికార్డులు సృష్టించి పట్టా భూమిగా గత బీఆర్ఎస్ హయాంలో దొంగ పాసుపుస్తకాలు కృష్టించి రెవెన్యూ రికార్డులు సైతం మర్చేశారు.అప్పటి నుండి ప్రభుత్వ ప్రజలకు చెందాల్సిన స్థలం అక్రమార్కుల చేతికి చెందకూడదనే కోర్టులలో కొట్లాడుతూ వస్తున్నారు.అయితే ఈ భూమి ప్రభుత్వానికి చెందినదేనాని సుల్తాన్ పల్లి
గ్రామానికి చెందిన ప్రజలతో కలిసి గత కొన్ని ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తూ గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ భూమిగా సోమవారం ఆర్డర్ తెచ్చుకున్న సుల్తాన్ పల్లి గ్రామప్రజలు.ఈ సందర్భంగా ఈ భూ పోరాటంలో సహకరించిన సుల్తాన్ పల్లి గ్రామస్తులకు అధికారులకు మీడియా ప్రతి నిధులకు ప్రతి ఒక్కరికి మా గ్రామం తరపున మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.ఈ భూమి ప్రభుత్వ ప్రజలకు చెందాల్సిన అవసరం ఉందని అందులో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతిపత్రం సమర్పిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అధికారులు వెంటనే ఇక్కడ ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వం తీసుకోవాలని అధికారులు సూచించారనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవం..

### నూతన అధ్యక్షున్ని ఘనంగా సన్మానించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నిక నియామకపత్రాన్ని రామచందర్ రావుకు అందజేశారు. శోభాకరంద్లాజె,కిషన్ రెడ్డి నుంచి రామచందర్ రావు బాధ్యతలను తీసుకున్నారు.
కొత్తగా ఎన్నికైన రామచందర్ రావ్ కు పార్టీ సీనియర్ నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్,డీకే అరుణ,లక్ష్మణ్, షాద్ నగర్ పట్టణానికి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి తో పాటు పలువురు సీనియర్ బీజేపీ నాయకులు రామచందర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..క్యాడర్ బేస్ పార్టీ బీజేపీ అని..పార్టీ కార్యకర్తలే నాయకులని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 34 లక్షల సభ్యత్వం ఉందని చెప్పారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి




మాట్లాడుతూ,నూతన అధ్యక్షునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన అధ్యక్షుని సారథ్యంలో తెలంగాణలో బిజెపి పార్టీ మరింత పటిష్ఠంగా తయారవ్వాలని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని నూతన అధ్యక్షున్ని ఘనంగా సన్మానించారు.



# పసిపిల్లల బడిలో పాములు.. పందికొక్కులు..

**అక్కడే చిన్నారి బాలల "అంగన్వాడీ" చదువులు.. ఫరూక్ నగర్ అంబేద్కర్ కాలనీలో కనిపించిన దుస్థితి..**

**గతంలో పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ఆయన సూచన మేరకు నేడు కాంగ్రెస్ నేతల పరిశీలన..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంత నిధులతో ఫ్లోరింగ్ ఏర్పాటుకు నిర్ణయం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పసిపిల్లలు చదువుకోవాల్సిన అంగన్వాడీ కేంద్రంలో పాములు సంచరిస్తున్నాయి.. పందికొక్కులు, ఎలుకలు విజృంభిస్తున్నాయి.. పట్టించుకునే వారు లేక శిథిలమైన భవనం ఇలా ప్రమాదకరంగా మారగా ఇంకా అక్కడే పిల్లల చదువులు కొనసాగుతున్నాయి. పట్టణంలోని ఫరూక్ నగర్ అంబేద్కర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం దుస్థితి ఇది. గతంలో వార్డు పర్యటనలో భాగంగా ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా వీక్షించిన షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ దానిని బాగు చేయాలన్న సంకల్పంతో మంగళవారం కాంగ్రెస్ నాయకులను అక్కడికి వెళ్లి మౌలిక సదుపాయాలను పరిశీలించాలని పంపించారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన,ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు,సీనియర్ నేత కృష్ణారెడ్డి,చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, అగ్గనూరు బస్వం, ముబారక్ అలీ ఖాన్, అందేమోహన్, మురళీమోహన్ అప్పి తదితర స్థానిక అంబేద్కర్ కాలనీ నాయకులు పరిస్థితిని ప్రత్యక్షంగా వీక్షించారు. దానిని పునరుద్ధరించేందుకు సంకల్పించారు. ఎమ్మెల్యే సొంత ఖర్చుతో అక్కడ అంగన్వాడి కేంద్రంలో బండలు వేయడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు వెల్లడించారు. అంతకుముందు అంగన్వాడి ఆయాను టీచర్ రాలేదా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.ఈరోజు ఆలస్యమైందని వారు చెప్పడంతో అంగన్వాడి పాఠశాల పరిస్థితి పై వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### మరీ ఇంత దారుణమా..?

అంబేద్కర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన స్థానిక వ్యవసాయ కమిటీ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,గిరిజన, ఆదివాసి కోఆర్డినేటర్ పి.రఘు నాయక్ మాట్లాడుతూ, ఇంతకాలంగా అంగన్వాడి కేంద్రం పూర్తిస్థాయి శిథిలావస్థలో ఉన్నప్పటికీ గత నాయకులు ఎవరు పట్టించుకోవడం శోచనీయమన్నారు. వార్డుకు గత కౌన్సిలర్ ఉన్నప్పటికీ ఈ చిన్న సమస్యను కూడా ఎవరి దృష్టికి తీసుకు రాకపోవడం,కనీసం దాతల సహకారంతోనైనా బాగు చేయించకపోవడం దారుణం అన్నారు. ఇలాంటి ప్రతి సమస్యను వార్డుల వారిగా తిరిగి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అత్యంత చిన్నారులు చదువుకునే ఇలాంటి కేంద్రాలు ప్రమాదరహితంగా ఉండాలని,చిన్నారుల రక్షణ అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు.వార్డుల వారీగా పర్యటిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వాటిపై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి పెడుతుందని ఆయన స్పష్టం చేశారు. వార్డు ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా ఎమ్మెల్యే దృష్టికి వార్డు నాయకుల ద్వారా తీసుకురావాలని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు స్థానిక ఎమ్మెల్యే శంకర్ కృషిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

# షాద్ నగర్ లో ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై స్పందన**

**చట్ట ప్రకారమే ప్రభుత్వం చర్యలు**

**షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి**

**హ్యాట్సాఫ్ అంటూ ఎమ్మెల్యే శంకర్ కు "సెల్యూట్ చేసిన మంత్రి"**

**ఎమ్మెల్యే శంకర్ ను ప్రశంసలతో ముంచెత్తిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
చేసిన వెధవ పనికి సిగ్గుపడకుండా దాడులు చేస్తామని ప్రకటనలు చేయడం సహించబోమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కన్హ శాంతి వనం కార్యక్రమానికి హాజరైన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయానికి మంత్రి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్,షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, రఘు నాయక్,చెంది తిరుపతిరెడ్డి,అగ్గనూర్ బస్వం,ముబారక్ అలీ ఖాన్ మొహమ్మద్ ఇబ్రహీం,అందే మోహన్,లింగారెడ్డి గూడా అశోక్, గంగముని సత్తయ్య తదితరులు మంత్రిని కండువాలతో సన్మానించారు.

**ఎమ్మెల్యే శంకర్ కు సెల్యూట్ చేసిన మంత్రి**

మంత్రి జూపల్లి కృష్ణారావు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వతహాగా కట్టిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని పరిశీలించారు. కళాశాల నిర్మాణాలను స్వయంగా పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు కళాశాల నిర్మాణ వ్యయం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యపోయారు. దాదాపు 80 శాతం నిధులు ఎమ్మెల్యే సొంతంగా భరిస్తూ మరికొన్ని విరాళాలు పట్టణ ప్రముఖుల ద్వారా స్వీకరించి చేపట్టిన ఈ మహా కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముగ్ధులయ్యారు. ఇంత గొప్ప ఆశయంతో విద్య కోసం ఎమ్మెల్యే శంకర్ పడుతున్న తపన తనను ఆకట్టుకుందని వెంటనే సెల్యూట్ చేశారు.వీర్లపల్లి శంకర్ లాంటి వ్యక్తులు తమ కాంగ్రెస్ ఎమ్మెల్యే అయినందుకు గర్వపడుతున్నామని అన్నారు.ఇలాంటి స్వప్రయోజనాలు స్వార్థ చింతన లేకుండా భవిష్యత్ తరాల బాబు కోసం మంచి విద్యను అందించేందుకు మౌలిక సదుపాయాల రూపకల్పనలో భాగంగా సొంత నిధులు వెచ్చించి గొప్పగా ఆలోచించి ఈ కార్యక్రమానికి పూనుకోవడం తనను అమితంగా ఆకట్టుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసించారు. అదేవిధంగా కళాశాలలో విద్యాభివృద్ధి కోసం గత విద్యా సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా స్వయంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే విషయాన్ని



మీడియా అదే విధంగా లెక్చరర్లు స్థానిక నాయకులు కూడా చెప్పడంతో మంత్రి మురిసిపోయారు. అదేవిధంగా చెత్త కాగితాలు ఏరుకునే మురికివాడలోని పిల్లలను చేరదీసి ఆర్థికంగా వారికి కొంత ఖర్చు చేసి అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలకు తీసుకెళ్లి వారిని చేర్పించడం ఇలాంటి విషయాలను న్యూస్ చానల్స్ తెలుసుకొని మంత్రి పొంగిపోయారు.ఇంత గొప్ప ఆలోచనతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే శంకర్ లాంటివాళ్లు ఈ సమాజానికి ఎంతో అవసరమని జూపల్లి కృష్ణారావు వివరించారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన..

**ప్రజావినికిడి,(ఇబ్రహీంపట్నం):**
తెలంగాణా రాష్ట్ర ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనం నిర్మాణానికి మంగళవారం రోజు ఉదయం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు బ్యాంకు కాలనీ వద్ద శంకుస్థాపన చేసిన గౌరవ తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, బి



ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు,



పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో రైతుల పాలిట రాబందు తాసిల్దార్..

**ప్రజావినికిడి,(తలకొండ పల్లి):**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో ఏసీబీకి చిక్కారు.గత కొన్ని నెలలుగా వరుస కథనాలు ఎమ్మార్వో కార్యాలయం పైన,ఎమ్మార్వో పైన వస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన రెవెన్యూ జిల్లా యంత్రాంగం..మంగళవారం రోజు అంతారం గ్రామానికి చెందిన రైతు పొలం తన పొలం మార్పు చేయడం కోసం ఒక లక్ష 50 వేలకు డబ్బులకు మాట్లాడుకుని మంగళవారం రోజు పదివేల రూపాయలు తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ఎమ్మార్వో...ఒక్కో పనికి ఒక్కో ధర



నిర్ణయించి గత కొద్ది కాలంగా తలకొండపల్లి మండల పేద రైతులను పీడిస్తూ డబ్బులు వసూలు చేసిన ఎమ్మార్వో తిమింగలం...బడా బాబులకు ఒక లెక్క...పేదలకు మరో లెక్క..డబ్బులు ఇస్తేనే ఫైల్ ముందలికి కదిలే వ్యస్థను తయారు చేసి ఎమ్మార్వో కార్యాలయం అంటేనే రైతులు బెంబేలెత్తే పరిస్థితికి తలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయం తీసుకువచ్చిన వైనం... రెవెన్యూ వ్యవస్థనే నాశనం చేసిన బూకాసురుడు ఎమ్మార్వో... మంగళవారం రోజు ఎమ్మార్వో ఏసీబీకి పట్టు పడడం రైతులు అందరూ హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మార్వో ఏసీబీకి పట్టు పడడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## హిమాయత్ సాగర్ లో దూకి వ్యక్తి ఆత్మహత్య..

**కేసు నమోదు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు..**

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**
జులై 01,హిమాయత్ సాగర్ లో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం హిమాయత్ సాగర్ లో ఓ వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరగడం తో హిమాయత్ సాగర్ లేక్ సిబ్బంది సమాచారం అందడం తో



వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని వెలికి తీశారు.అనంతరం మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలిసుల ప్రాథమిక విచారణ లో మృతుడు ముకేశ్ గా గుర్తించారు. ఆత్మహత్య కు కారణాలు తెలియలేదు.

## నిమ్స్ హాస్పిటల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు..

**అడిషనల్ ఏసిపి వి. సత్యనారాయణ.. నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రామరాజు..**






**ప్రజావినికిడి (శంషాబాద్):జులై 01,** డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ శంషాబాద్ నిమ్స్ హాస్పిటల్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వరం అడిషనల్ ఏసిపి వి సత్యనారాయణ ఏషియన్ అథ్లెటిక్ గోల్డ్ మెడలిస్ట్ నందిని పాల్గొని నిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్, డాక్టర్ రామరాజు, సంతోష్,శ్వేతా,డాక్టర్ గోవర్ధన్,డాక్టర్ కార్తీక్,డాక్టర్ అనిల్, డాక్టర్స్ కి సన్మానము చేసి డాక్టర్స్ సేవలను ఈ సందర్భంగా ఈ మధ్యకాలంలో ఏషియన్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నందిని ఆగసర నీలిమ్స్ హాస్పిటల్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ డే సందర్భంగా డాక్టర్లకు డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## బజరంగ్ దళ్ అచ్చంపేట ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ డిఎఫ్ ఓ రోహిత్ గోపిడీ ని కలిసి తొలి ఏకాదశి పర్వదినాన లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శన నిమిత్తం అటవీ అనుమతి కొరకు వినతి పత్రం అందించడం జరిగింది.

**సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ**



**ప్రజావినికిడి,(అచ్చంపేట):**
ఈ సందర్భంగా భజరంగ్ దళ్ అచ్చంపేట సంయోజక్ శివ చంద్ర గౌడ్ మాట్లాడుతూ,
ప్రతి ఏటా తొలి ఏకాదశి పర్వదినాన లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శనం చేసుకోవడం ఈ ప్రాంత ప్రజల ఆనవాయితీ %ఽ% సంప్రదాయంగా వస్తుంది, అందుకుగాను ఈ సంవత్సరం ఈనెల 6వ తేదీన తొలి ఏకాదశి పర్వదినాన సందర్భంగా లొద్ది మల్లయ్య దేవస్థానానికి దర్శనం నిమిత్తం అటవీ అనుమతులు ఇవ్వవలసిందిగా డి ఎఫ్ ఓ రోహిత్ గోపిడి గారికి వినతి పత్రం అందించడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ తొలి ఏకాదశి సందర్భంగా ఒకరోజు అనుమతి ఇస్తామని,ఈ ప్రాంత ప్రజలు లొద్ది మల్లయ్యను దర్శనం చేసుకోవచ్చని, పర్యాటకులకు అనుమతి లేదని, ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అభయారణ్యంలో వెలసిన ఈ దేవస్థానానికి తగు జాగ్రత్తలు తీసుకొని, చెట్లను కొట్టకుండా %ఽ% జంతువులకు హాని కలిగించకుండా దర్శనం చేసుకోవాల్సిందిగా వారు సూచించారు,అభయారణ్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధం అని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చందులాల్ చౌహాన్, శివాజీ నరేష్, తిరుపతి,అజయ్ కుమార్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడు రాంచందర్ రావు ని సన్మానించిన.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ,బీజేపీ సీనియర్ నాయకులు ఎన్.రాంచందర్ రావు ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ వేద కన్వెన్షన్ లో పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గోని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడునిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ శాలువాతో సన్మానించిన పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్, బీజేవైఎం శంషాబాద్ మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్,ఎలాగని నగేష్ గౌడ్,కనకమామిడి కిట్టు,శివ,కమల్ ఆనంద్,పవణ్ తదితరులు పాల్గొన్నారు.

### సీతారాం ధూళిపాళ జన్మదిన సందర్భంగా

## పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ..



**ప్రజవినికిడి, (రాజేంద్రనగర్):** జులై 01,ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నాడు పుప్పాలగూడ గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల మొదటి తరగతి 38 మంది విద్యార్థులకు 2 చొప్పున,2వ తరగతి 40 మంది విద్యార్థులకు 3 చొప్పున,3వ తరగతి 48 మంది విద్యార్థులకు 4 చొప్పున, 4 అదేవిధంగా 5వ తరగతి 80 మంది విద్యార్థులకు 5 చొప్పున మొత్తంగా 786 బుక్స్ పంపిణీ చేశారు.వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ చేస్తూ,ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ జన్మదినం పురస్కరించుకొని ఇందుకు గాను సంస్థ సభ్యురాలు ఉమ దేవి సీతారాం ఆర్థిక సహకారంతో కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది.ఈ సమయంలో వి ఆర్ ఫోర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సంస్థ సభ్యులు దిలీప్ కక్కడ్,రాజశేఖర్, బొడ్డు శ్రీధర్,సుమ నళిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.ఎం నాయక్ తో పాటు సహచర అధ్యాపకులు శ్రీధర్ రెడ్డి,ఖాజా మొయినుద్దీన్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సేఫ్టీ వీక్

### విద్యుత్ ప్రమాదాలపై భద్రత అవగాహన కల్పించిన అధికారులు.



ప్రజావినికిడి,(షాద్ నగర్):విద్యుత్ వినియోగంలో భద్రత ప్రాముఖ్యతను ప్రజలకు, సిబ్బందికి తెలియజేసేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో "సేఫ్టీ వీక్" భద్రతా వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా షాద్ నగర్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వారి కార్యాలయంలో "సేఫ్టీ వీక్" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ అధికారులు మాట్లాడుతూ,వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలలో భాగంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి వివరించారు. అదేవిధంగా వారం రోజులుగా విస్తృత ప్రచారం,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.విద్యుత్ సరఫరా,నిర్వహణలో సిబ్బంది పాటించాల్సిన భద్రతా నియమాలను వివరించి,ముఖ్యంగా, పని చేసేటప్పుడు వ్యక్తిగత భద్రతా పరికరాలు (పిపిఈ) ధరించడం,విద్యుత్ లైన్‌లకు దూరంగా ఉండటం, తడి చేతులతో విద్యుత్ ఉపకరణాలను తాకవద్దని సూచించారు.గృహ వినియోగదారులకు కూడా షార్ట్ సర్క్యూట్‌లు, ఓవర్‌లోడ్‌ల వంటి ప్రమాదాలను ఎలా నివారించాలో వివరించారు.ఈ కార్యక్రమంలో డిఈ శ్యామసుందర్ రెడ్డి, ఏడిఈ సత్యనారాయణ,టౌన్ ఏఈ వినోద్,రూరల్ ఏఈ షణ్ముఖ రెడ్డి, కొందుర్గు ఏఈ రవికుమార్,విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది,కష్టమర్లు ఉన్నారు.

## ఘనంగా నెహ్రూ నగర్ బంజారా బస్తీ తుల్జా భవాని అమ్మవారి బోనాల జాతర... పాల్గొన్న పుప్పాల భాస్కర్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 129 సూరారం డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ బంజారా బస్తీలోని తుల్జా భవాని అమ్మవారి బోనాల జాతరకు దివంగత నాయకులు రాంసింగ్ తనయుడు దశరథ్ ఆహ్వానానికి ముఖ్య అతిథిగా 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మైనార్టీ సీనియర్ నాయకులు ఫిరోజ్ పాల్గొని పూజ కార్యక్రమలు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి తాటి రవి కుమార్,శంకర్ నాయక్,అనిల్ నాయక్,రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతుల జోలికొస్తే ఊరుకోం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చిలకమర్రి రైతులు, గ్రామస్తులు**

**మీడియా,రెవిన్యూ యంత్రాంగం చొరవతో న్యాయం జరిగిందని వెల్లడి - ఇలాంటి మోసాలపై కఠిన చర్యలు..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ నియోజకవర్గంలో నిరుపేద రైతులను మోసం చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" హెచ్చరిక జారీ చేశారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారెడ్డి, వినోద రైతులు కలుసుకున్నారు. మోసపూరిత పద్ధతిలో తమ పేరిట ఉన్న భూములను గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి అతని తండ్రి సుభాన్ రెడ్డి మరికొందరు అక్రమ పద్ధతులతో పట్టా మార్పిడి చేయించడం తదితర వ్యవహారాల్లో మీడియా కథనాలపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక ఆర్డీఓ ఎన్ఆర్ సరిత, ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి తదితరులు బాధితులకు సహకారం అందించే విధంగా పట్టా మార్పిడి విషయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో



మాట్లాడి మోసానికి గురైన కొత్తపల్లి వినోద కొత్తపల్లి నరసింహారెడ్డి భూమిని తిరిగి వారికి వచ్చే విధంగా అధికారులు శ్రీకారం చుట్టడంతో సదరు రైతులు ఎమ్మెల్యేను కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. వ్యవహారాలు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మెల్యే శంకర్ చర్చలు సఫలీకృతమై పేద రైతుల భూమి ఇతరులకు రిజిస్ట్రేషన్ అయిన క్రమంలో దానిని రద్దు చేయడం పట్ల చిలకమర్రి గ్రామ రైతు కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి తదితరులు గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు చేసిన మేలు జీవితంలో వారు మర్చిపోలేని పేర్కొన్నారు.ఎమ్మెల్యే శంకర్ ఆప్యాయతగా సదరు రైతులను పలకరించి ధైర్యం చెప్పారు.ఎవరికి ఏ అన్యాయం జరగనివ్వనని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు.నిరుపేద రైతాంగాన మోసం చేస్తే సహించానని ఈ విషయంలో మోసానికి పాల్పడ్డ ఎంతటి వారైనా కఠినంగా చర్యలు ఎదుర్కొక తప్పదని పేర్కొన్నారు. చట్టం తన పని చేసుకోపోతుందని ఎవరిని ఉపేక్షించమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# పునర్జన్మను ఇచ్చే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే**

**షాద్ నగర్ ప్రముఖ వైద్యులను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రక్తదానం చేసిన వైద్యులు..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):కనిపించని ఆ దేవుడు ఊపిరిపోస్తాడు.. కనిపించే ఈ దేవుళ్లు మనకు పునర్జన్మను ప్రసాదిస్తారు.వైద్యులే మనకు సమాజంలో దేవుళ్లనీ..ఆసుపత్రులే వైద్యాలయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కొనియాడారు. ఇంటర్నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను పురస్కరించుకుని పలువురు వైద్యులు తదితరులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డాక్టర్స్ డే ను ఉద్దేశించి మాట్లాడుతూ అంకితభావంతో, నిస్వార్థ సేవతో, ఆరోగ్యవంతమైన సమాజం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మదన్ మోహన్ రెడ్డి,చెంది మహేందర్ రెడ్డీ,శరత్ చంద్ర బాబు,శివ నాగయ్య,కమ్మదానం సుధాకర్,నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,స్థానిక వైద్యులు బండారు రమేష్, అనురాగ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వా%శీ%, కృష్ణారెడ్డి, గుర్రంపల్లి రవీందర్ రెడ్డి,ఇబ్రహీం,రఘు నాయక్,మహమూద్, కృష్ణ, సుదర్శన్ గౌడ్, సీతారాం,శ్రీశైలం గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,రఘు గౌడ్,శ్రీను నాయక్, ముబారక్ అలీ ఖాన్,లింగా రెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మొగిలిగిద్దలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై.రవీందర్ యాదవ్**

**బుగ్గ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వై. రవీందర్ యాదవ్**



ప్రజావినికిడి,(షాద్ నగర్):ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో మంగళవారం శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయకుడు వై. రవీందర్ యాదవ్ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పొందారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి యేటా ఆషాడ మాసంలో గ్రామదేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. దేవాలయం ప్రాంగణం వద్ద గ్రామ బీఆర్ఎస్ నాయకుడు బుగ్గ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్



నాయక్, నాయకులు వీరేశం గుప్తా,రాయికల్ వెంకట్ రెడ్డి,రవి గౌడ్, నగరం శ్రీను,గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సి.హెచ్ ప్రతాప్ కుమార్ ను ఘనంగా సన్మానించిన మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 డివిజన్ జీడిమెట్ల గ్రామంలో డాక్టర్స్ డే ను పురస్కరించుకుని గత1993వ సంవత్సరం నుండి నేటి వరకు జీడిమెట్ల గ్రామము. పరిసర ప్రాంతాలందరికి కూడా తక్కువ ధరలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ సి.హెచ్. ప్రతాప్ కుమార్ ని మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యుడు మనకు పునర్జన్మనిస్తాడు.. డాక్టర్ అంటే ధైర్యం... డాక్టర్ అంటే ఒక ఆయువు...డాక్టర్ అంటే.. ఆత్మస్థైర్యంతో అంకితభావంతో నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తున్న వైద్యులు దైవంతో సమానమని గుర్తు చేశారు. డాక్టర్ లందరికీ జాతీయ వైద్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జీడిమెట్ల



ప్రజలకు పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి నూతనంగా ఏర్పడ్డ కాలనీలకు అపార్ట్మెంట్స్ అందరికి కూడా మెరుగైన సేవలు అందిస్తున్నందుకు డాక్టర్ ప్రతాప్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోబి.రంగయ్య,గణేష్,డాక్టర్ సిహెచ్ కుశాల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నేరస్తుల పాలిట విక్రమార్కుడు...
# అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు..

- శాంతి భద్రతల విషయంలో రాజీలేదు... ఉద్యోగ నిర్వహణలో అలుపే లేదు..
- కేసుల లక్ష్య చేదనలో సాంకేతిక నైపుణ్యం...అది ఆయనకే సొంతం..
- ఎన్నో రివార్డులు.. మరెన్నో ప్రశంసలు..
- కేసు ఏదైనా సరే చేదించే వరకు ఊరుకోడు... సరిగ్గా నిద్రను కూడా దరిచేరనీయడు..
- ఉన్నతాధికారుల అభినందనలు.. సహచరుల ప్రశంసలు..
- డ్రగ్స్ రహిత సమాజమే ఆయన లక్ష్యం....
- ఆయనే మన షాద్ నగర్ సర్కిల్ పట్టణ సీఐ విజయ్ కుమార్..

లక్ష్యసాధనలో అదరక బెదరక, సాంకేతిక నైపుణ్యంతో, నేరస్తుల పాలిట పట్టు వదలని విక్రమార్కుడి లాగా,శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా,ఉద్యోగ నిర్వహణలో అలుపన్నదే లేకుండా, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ ఎన్నో కేసులను ఛేదించిన,ఎందరో అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు మన షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ తన ఉద్యోగ ప్రస్థానంలో షాద్ నగర్ పట్టణంలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక చిన్న వ్యాసం మీ ముందుకు...

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

### అంకితభావంతో పనిచేయడమే ఆయన లక్షణం

ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసే చాలా కొద్ది మందిలో షాద్ నగర్ పట్టణ సీఐ విజయకుమార్ ఒకరు. ఆయన ఉద్యోగ నిర్వహణలో ప్రతి కేసును ఒక సవాలుగా స్వీకరించి పూర్తి అంకితభావంతో కేసు లక్ష్య చేదనలో తనకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని, నేరస్తులను పట్టుకోవడంలో ఆయనకు ఆయనే ఒక ప్రత్యేకం.ఆ ప్రత్యేకత ఉన్నతాధికారుల వద్ద ఆయన తీసుకున్న రివార్డులు,తోటి సహచర్ల వద్ద ఆయన అందుకున్న ప్రశంసలు. పట్టణ సీఐ విజయకుమార్ ప్రస్థానం సాగిందిలా...

2007వ సంవత్సరంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ నందు ఉద్యోగ ప్రస్థానం కొనసాగించిన విజయ్ కుమార్ అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఆ తర్వాత మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో ఆ తరువాత నల్గొండ జిల్లాలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్లో, అనంతరం మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఒక క్రమశిక్షణ కలిగిన ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నో కేసులలో ఆత్మస్థైర్యంతోపాటు, ఎంతో తెలివిగా చాకచక్యంగా వ్యవహరించడంతో మాదాపూర్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఉన్న సమయంలోనే 2012 వ సంవత్సరంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన తరువాత రాయదుర్గం పోలీస్ స్టేషన్లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా కూడా పనిచేసి ఎన్నో కేసులు లక్ష్య చేదనలో తన వంతు పాత్ర పోషించాడు.ఆయన పోలీసు శాఖలో చేస్తున్న సేవలకు గాను అప్పటి డీజీ మహేందర్ రెడ్డి సొంతంగా ఏర్పాటు చేసిన హాట్స్పాట్ ఎనాలసిస్ లో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేసిన విజయ్ కుమార్ టీంకు 2019లో లక్ష రూపాయల రివార్డు రావడం ఆయనకు ఆయనే ఒక ప్రత్యేకత. ఆ తర్వాత రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి అనంతరం శంషాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ గా కూడా తన విధులను పూర్తి కావించారు. శంషాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ గా పని చేసిన తర్వాత గత సంవత్సరం 2024, జూన్ 30వ తేదీన షాద్ నగర్ పట్టణ సీఐగా బాధ్యతలు తీసుకొని సంవత్సరం పాటు ఎలాంటి మచ్చ లేకుండా ఉద్యోగ నిర్వహణను నిర్వహిస్తూ తనదైన శైలిలో ఎన్నో కేసులను పరిష్కరించి అందరి చేత శభాష్ అనిపించుకున్న మన పట్టణ సిఐ విజయ్ కుమార్ సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు.

### మూర్తిభవించిన ఒక మానవతా మూర్తి మన పట్టణ సీఐ విజయ్ కుమార్

శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ పోలీస్ స్టేషన్లో పనిచేసినప్పుడు,ఆ తర్వాత శంషాబాద్ లోని స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ గా పని చేసినప్పుడు ఎంతోమంది అభాగ్యులకసొంతంగా చేయూతనిచ్చి ఎంతోమందిని వృద్ధాశ్రమంలో చేర్చడం ఆయనలోని మానవతా మూర్తికి నిదర్శనం.మొన్నటికి మొన్న మన షాద్ నగర్ పట్టణంలో కూడా ఒక వృద్ధ మహిళను ఆ మహిళ కుటుంబీకులే రైల్వే ప్లాట్ ఫామ్ పై విడిచిపెట్టి వెళితే విషయం తెలుసుకున్న మన పట్టణ సీఐ విజయకుమార్ వెంటనే స్పందించి లింగారెడ్డిగూడెం గ్రామ సమీపంలో కల ఎఫ్వీఎస్ వృద్ధాశ్రమం యాజమాన్యంతో మాట్లాడి ఆ వృద్ధ మహిళను అందులో చేర్పించడం ఆయనలోని గొప్ప మానవత్వానికి ఒక నిదర్శనం.



**నేరస్తుల పాలిట విక్రమార్కుడు...**
**అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు**

క్రమశిక్షణ కలిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగాన్ని నిర్వహిస్తూ,తన తోటి సహచరులను నిరంతరం చిరునవ్వుతో పలకరిస్తూ,తనను కలవడానికి వచ్చిన కక్షిదారులకు పూర్తి సమయం ఇస్తూ, ఎంతోమంది అభాగ్యులను వృద్ధాశ్రమాలలో చేరుస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్న పట్టణ సీఐ విజయ్ కుమార్ కేసుల లక్ష్య చేదనలో కూడా అంతే కఠినంగా ఉండడంతో ఈ ఒక్క సంవత్సరంలోనే కొలిక్కిరాని ఎన్నో కేసులను,పది మర్డర్ కేసులను,రెండు మర్డర్ ఫర్ గైన్ కేసులను,దొంగతనం కేసులను,చైన్ స్నాచింగ్ కేసులను అత్యంత తక్కువ సమయంలో చేదించి ఉన్నతాధికారుల మన్ననలను పొందాడు,ఎన్నో రివార్డులు సొంతం చేసుకున్నాడు. ఆయన చాకచక్యంతో చేసిన కేసులలో వచ్చి రాగానే కమ్మదనం ఫామ్ హౌస్ లో జరిగిన మర్డర్ కేసును 38 గంటలలోపే చేదించడం,అలాగే దూస్కల్ చెరువులో మిస్సింగ్ కేసుగా నమోదయి మర్డర్ కేసుగా మారిన ఒక మహిళ శవం కేసును చేదించడం,శ్రీనివాస కాలనీలో ఒక ప్లాస్టిక్ మూటలో మహిళా శవం కేసును చేదించడం ఇలా ఎన్నో మర్డర్ కేసులలో తనకున్న సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకొని కేసులను పూర్తి చేసి నేరస్తులను జైలుకు పంపించడం ఆయనలోని ప్రతిభాపాటవాలకు అద్దం పడతాయి. రంగారెడ్డి జిల్లాలోని అత్యధికంగా సెల్ ఫోన్లు రికవరీ చేసి వాటిని తిరిగి సెల్ ఫోన్ యజమానులకు అందించిన ఘనత కూడా ఆయనదే.

### డ్రగ్స్ నిర్మూలన నా ధ్యేయం...
### డ్రగ్స్ రహిత సమాజం నా ఆశయం...

**పట్టణ సీఐ విజయకుమార్**

డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్నదే ఆయన నిరంతర ఆశయం, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం నిరంతరం ప్రయత్నం చేసే పట్టణ సిఐ విజయ్ కుమార్ పట్టణంలోని ఎన్నో పాఠశాలలలో కళాశాలలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ అందరిలో చైతన్యం తీసుకువస్తూ విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కాకూడదు అంటూ, డ్రగ్స్ సేవించడం వల్ల సమాజంలో అవినీతి పెరుగుతుందంటూ, కావున అందరూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలంటూ విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తూ ఎన్నో సమావేశాలు నిర్వహించడం ఆయనకు ఆయనే ఒక ప్రత్యేకం.క్రమశిక్షణ కలిగిన ఒక పట్టణ సీఐగా,ఎందరో అభాగ్యులను వృద్ధాశ్రమాలలో చేరుస్తున్న ఒక మానవతా మూర్తిగా, స్టేషన్కు వచ్చే కక్షిదారులకు చిరునవ్వుతో సమాధానాలు ఇచ్చే ఒక మంచి వ్యక్తిత్వం గల మనిషిగా డ్రగ్స్ రహిత సమాజాన్ని చూడాలని ఒక సమాజ సేవకునిగా పట్టణంలో ఒక సంవత్సరం పాటు ఉద్యోగ నిర్వహణను పూర్తిచేసుకుని రెండవ సంవత్సరంలోకి అడుగుడుతున్న పట్టణ సీఐ విజయ్ కుమార్ కు శుభాభినందనలతో..

## గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

### దేవునిపల్లి మాజీ సర్పంచ్ చేగురి రాఘవేందర్ గౌడ్..
### శ్రీకృష్ణ గోశాలకు ఒక లోడ్ ట్రాక్టర్ వరిగడ్డి కట్టలు దానం..



ప్రజావినికిడి,(షాద్ నగర్): మున్సిపాలిటీలో గల చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు. రాఘవేందర్ చారి పంతులు.చేగురి రాఘవేందర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.గోవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చేగురి రాఘవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీకృష్ణ గోశాలలోని గోవులకు ఆయన ఒక లోడ్ ట్రాక్టర్ వరిగడ్డి పశువులకు అందజేశారు.ఈ సందర్భంగా పశువులకు ఒక ట్రాక్టర్ వరిగడ్డి దానం చేసిన చేగురి రాఘవేందర్ గౌడ్ కి దేవాలయ కమిటీ తరపున మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా
### డాక్టర్ మచందర్ ను సన్మానించిన కార్పొరేటర్ రావుల శేషగిరి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లో డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం డాక్టర్ మచందర్ నీ సన్మానించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో పిట్ల మల్లేష్ మురళీకృష్ణ, చిన్న మురళి,హనుమంతు, శివ,రవి,మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## జన్మదిన శుభాకాంక్షలు..: కార్పొరేటర్ రావులశేషగిరి..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ పరిధిలో హెచ్ ఏ ఎల్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు కు, బాలయ్య నగర్ అధ్యక్షులు నాగేష్ కు అలాగే ఉషోదయ కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు పీరారెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఆపదలో చేయూత... సీఎం సహాయనిధి
### : నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ సిహెచ్. శ్రీనివాసా రావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/- (రెండు లక్షల యాభై వెల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్ - ఎల్ఓసి మంజూరి పత్రాలను శ్రీనివాసా రావు గారికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, దూసకంటి పద్మ రావు,గోపాల్ యాదవ్,సంజీవ రెడ్డి, అంజాద్,నర్సింగ్ రావు,ఎండీ షకీల్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళను వివస్త్రను చేసి, దాడి చేసిన ఘటనలో 25 మంది రిమాండ్

**-మూడు కార్లు,రెండు సెల్ ఫోన్లను సీజ్ చేసిన పోలీసులు**



**ధర్మసాగర్/జూలై1ప్రజావినికిడి, :**ఇటీవల ఓ మహిళను వివస్త్రను చేసి,దాడి చేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనంగా మారిన విషయం విదితమే.ఈ సంఘటనకు సంబంధించి ఇప్పటి వరకు 25మంది నింధితులను అరెస్ట్ చేసి, రిమాండ్ విధించారు.సంఘటనకు సంబంధించి చిక్కుడు నాగరాజు తండ్రి లక్ష్మీనరసు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ధర్మసాగర్ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. ఈ కేసులో పోలీసు దర్యాప్తు కొనసాగుతుండగా, నిందితులుగా గుర్తించిన పలువురిని రిమాండ్కు పంపారు.జూన్ 28న చిక్కుడు గంగ, ఉస్తమ్ రమేశ్, ఉస్తమ్ యకయ్య, ఉస్తమ్ స్వామి, ఉస్తమ్ వేణు, ఉస్తమ్ దేవమ్మ, ఉస్తమ్ రజిత, ఉస్తమ్ శ్రావణి, ఉస్తమ్ సంతోష్, ఉస్తమ్ స్వరూప, ఉస్తమ్ తిరుపతిని పోలీసులు రిమాండ్కు పంపించారు.తర్వాతి రోజు జూన్ 29న నిందితురాలిగా ఉన్న రెడ్డబోయిన పార్వతమ్మను కూడా రిమాండ్కు తరలించారు.జూలై 1న బొల్ల రాజు, చిక్కుడు దేవేందర్, ఎర్ర ప్రభాకర్, దూబల రాజయ్య, మామిడాల వెంకటేశ్వర్లు, పేసరు రాములు, చిక్కుడు సాంబరాజు, చిక్కుడు రాజ పోశాలు, ఉస్తమ్ పోశాలు, పేసరు రమేశ్, బత్తిని రాజేశ్ లను పోలీసులు అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరు పరచి రిమాండ్కు తరలించారు.ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 25 మందిని పోలీసులు రిమాండ్కు పంపించారు. దర్యాప్తులో భాగంగా 3 కార్లు, రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పాశమైలారానికి
# ఎవరు బాధ్యులు ?



**జూలై1ప్రజావినికిడి,**

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. పొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు.. రోజూలాగు డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే వీడ్కోలు పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపుకైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాథలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధులేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవులే లక్ష్యంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రికి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి..వాటిని సక్రంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం రాలేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఛాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బిజెపి అధ్యక్షుడు ఎవరు..బిసియా, బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బిసిలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి. ప్రాణానికి కులమతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాతి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. ఇక ఇక్కడ కార్మికులే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం మరువకుండానే అనంతలోకాలు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్ణంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్వహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అంతేకాదు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాల బారినపడి కార్మికులు మృతిచెందిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇవన్నీ ఇకనుంచి బంద్ కావాలి. క్షేత్రస్థాయిలో ఒక్కో పరిశ్రమను అడుగడుగునా తనిఖు చేయాలి. నిపుణుల బృందంద పరిశీలించాలి. అప్పుడే ప్రమాదాలను కొంతయినా నివారించగలుగుతామని గుర్తించాలి.

## బాలికల హాస్టల్‌ను సందర్శించా
### హాస్టల్‌లో మెనూ పాటించని వార్డెన్
### అందుకే సస్పెండ్ : అనిత

విజయనగరం**జూలై1ప్రజావినికిడి,**



: పాయకరావుపేట బీసీ బాలికల కాలేజ్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఊహించని ఘటన ఎదురైంది.. హాస్టల్‌లో బాలికలతో కలిసి భోజనం చేస్తుండగా.. ఆమె తన ప్లేట్ వైపు చూసి.. కొంత ఆశ్చర్యానికి గురయ్యారు.. దీంతో, విద్యార్థులు అంతా నవ్వారు.. అయితే, ఇక్కడే హోంమంత్రి అనిత భోజనం చేస్తుండా.. ఆమె భోజనంలో బొద్దింక వచ్చిందనే ప్రచారం జరిగింది.. ఆ వార్తలపై హోం మంత్రి అనిత.. క్లారిటీ ఇచ్చారు
సోమవారం రోజు తాను పాయకరావుపేట బీసీ బాలికల కాలేజీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశానని తెలిపిన అనిత.. విద్యార్థులకు మంచి వసతలు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.. పాయకరావుపేట హాస్టల్ లో మెనూ పాటించలేదు. వార్డెన్ అందుబాటులో లేరు.. హాస్టల్ లో సెక్యూరిటీ కూడా లేరు.. దీంతో, వార్డెన్ ను సస్పెండ్ చేశామని తెలిపారు.. అన్ని హాస్టల్స్ ను తనీఖీలు చేయమని అధికారులను ఆదేశించామన్నారు.. అయితే, మంచిని కూడా చెడులాగ వైసీపీ వాళ్లు ప్రచారం చేస్తున్నారు.. వైసీపీ అఫిషియల్ ఫేజ్ లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. భోజనంలో చిన్న తల వెంట్రుక కనిపించింది అన్నారు.. మరోవైపు, గత ఐదు సంవత్సరాల్లో ఒక ఎమ్మెల్యే అయినా హాస్టల్స్ కు వెళ్ళరా? అని నిలదీశారు మంత్రి అనిత.. శ్రీశైలం ప్రసాదంలో బొద్దింక అని నిన్న ప్రచారం చేశారు. ఈ రోజు భోజనంలో బొద్దింక అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఎదో రకంగా బురద జల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు.. మేం చిత్తశుద్ధితో ఉన్నాం.. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం.. ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.. అసలు వైసీపీ వాళ్ళకు మానవత్వం ఉండదా? అధికారంలోకి రావాలి.. సీఎం కుర్చీలో కూర్చోవాలనే ఆలోచన తప్ప అని హోం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు..

## 76వసంతంలోకి
## వెంకయ్యానాయుడు
### శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు



అమరావతి,**జూలై1ప్రజావినికిడి,** ఏ హోదాలో ఉన్నా ప్రజాసేవే పరమావధిగా భావించడం వెంకయ్య నాయుడి ప్రత్యేకత అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విశిష్ట వ్యక్తిత్వమే వెంకయ్యకు రాజకీయాల్లో ప్రత్యేకతను తెచ్చి పెట్టిందన్నారు. 76వ వసంతంలోకి అడుగు పెట్టిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి అని కొనియాడారు. వెంకయ్య మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో సీఎం తెలిపారు.

## సమస్యలకు సమాధానం లేదు
### తప్పించుకునేందుకే విదేవీ యానం
### మోడీ విదేశీ పర్యటనపై జైరాం రమేశ్ విమర్శలు



న్యూఢిల్లీ,**జూలై1ప్రజావినికిడి,** తరచుగా విదేశాలకు ప్రయాణించే సూపర్ ప్రీమియమ్ ప్రధాని ఐదు దేశాల 'విహారయాత్ర'కు బయలుదేరారని కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీని ఎద్దేవా చేసింది. మణిపూర్ ఉద్రిక్తతలు, భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వాదనలు సహా నాలుగు అంశాలపై సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ తప్పించుకుంటున్నారని మండిపడింది. ప్రధాని మోడీ నిర్ణయం వల్లే ఆపరేషన్ సిందూర్‌లో మొదటి రెండు రోజుల్లో భారత్ తిరోగమనం ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన ఆరోపణల నుండి ప్రధాని పారిపోతున్నారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ఆరోపించారు. ఆపద,కష్టసమయంలోనూ కొందరు వ్యక్తులు ధైర్యంగా ముందుకు సాగుతారు. కానీ తప్పించుకునేందుకు 'తరచుగా విదేశాలకు ప్రయాణించే' మన ప్రధాని 8 రోజుల విహార యాత్రకు బయలుదేరారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశాన్ని ఆందోళనకు గురిచేస్తున్న నాలుగు సమస్యల నుండి ఆయన పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పట్టాలు తప్పినప్పటి నుండి, అక్కడి ప్రజలు సాధారణ జీవన పరిస్థితుల నుండి దూరమైనా ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రధాని మోడీ నిర్ణయాల కారణంగా భారత్ కొంత మేర నష్టాన్ని ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన వార్తలపై సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకు ప్రధానిమోడీ పారిపోతున్నారని జైరాం రమేష్ మండిపడ్డారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమ్మిట్ పాల్గొనడంతో పాటు ఎనిమిదిరోజుల పర్యటనలో ప్రధాని మోడీ గనా, ట్రినిడాడ్, టొబాగో, అ÷–జ్గ÷ంటీనా, నమీబియాలను సందర్శించనున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

---------------

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట
### రెండు వారాలపాటు చర్యలు నిలిపివేత
### హైకోర్టు ఆదేశాలు

అమరావతి,**జూలై1ప్రజావినికిడి,**



సింగయ్య మృతి ఘటనలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. జగన్‌తో పాటు ఇతరులపై నమోదైన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు కోర్ట్ ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. అయితే ఇప్పటికే ఈ కేసును బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. అందువల్ల తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరఫు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది. కాగా, ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వృద్ధుడు మృతిచెందాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. తొలుత జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడు చనిపోయాడని వార్తలు వచ్చినప్పటికీ నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే సింగయ్య పడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో జగన్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది.

# చరిత్రలో తొలిసారి..
## సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!

### సిబ్బంది నియామకాలు, ప్రమోషన్లలో కొత్త విధానం
### ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం కోటా కేటాయింపు
### జూన్ 23 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్



**జూలై1ప్రజావినికిడి,** దేశ అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు చరిత్రలో ఒక కీలకమైన, చారిత్రక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు తొలిసారిగా, తన సిబ్బంది నియామకాలు మరియు పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు రిజర్వేషన్ల విధానాన్ని అధికారికంగా అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా సుప్రీంకోర్టు ఒక బలమైన ముందడుగు వేసినట్లయింది.ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ జూన్ 24న సుప్రీంకోర్టు ఒక అంతర్గత సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ ప్రకారం, రిజర్వేషన్ల విధానం జూన్ 23, నుంచే అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. దీని ప్రకారం, కోర్టులో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేసే పోస్టుల్లో ఎస్సీ వర్గాలకు 15 శాతం, ఎస్టీ వర్గాలకు 7.5 శాతం కోటా వర్తిస్తుంది. ఈ రిజర్వేషన్ల అమలు కోసం రూపొందించిన 'మోడల్ రిజర్వేషన్ రోస్టర్', సంబంధిత రిజిస్టర్ల వివరాలను కోర్టు అంతర్గత నెట్‌వర్క్ అయిన 'సుప్‌నెట్'లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ఈ రిజర్వేషన్ విధానం సుప్రీంకోర్టులోని రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్లు, జూనియర్ కోర్టు అసిస్టెంట్లు, ఛాంబర్ అటెండెంట్లు వంటి పలు స్థాయిల్లోని పోస్టులకు వర్తించనుంది. ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించేందుకు కూడా చర్యలు తీసుకున్నారు. విడుదల చేసిన రిజర్వేషన్ జాబితాలో ఏవైనా లోపాలు ఉన్నాయని భావిస్తే, సిబ్బంది తమ అభ్యంతరాలను నేరుగా రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) దృష్టికి తీసుకురావచ్చని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.
ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయి హయాంలో ఈ చారిత్రక నిర్ణయం వెలువడటం గమనార్హం. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని అధిష్టించిన రెండో వ్యక్తిగా జస్టిస్ గవాయి చరిత్ర సృష్టించారు. ఆయన పదవీకాలంలోనే అత్యున్నత న్యాయస్థానంలో రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' సెట్‌లో చిరంజీవి సందడి



ఏపీ డిప్యూటీ సీఎంగా రాజకీయాల్లో బిజీగా ఉంటూనే, మరోవైపు సినిమాలను పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యారు పవన్ కల్యాణ్. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా సెట్‌కు మెగాస్టార్ చిరంజీవి నిన్న ఆకస్మికంగా విచ్చేసి సందడి చేశారు. తమ్ముడు పవన్ నటనను, చిత్రీకరణ జరుగుతున్న తీరును ఆయన దగ్గరుండి ఆసక్తిగా వీక్షించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హరీశ్ శంకర్, పవన్ కల్యాణ్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్న సమయంలో చిరంజీవి సెట్‌లో అడుగుపెట్టారు. పవన్ పక్కనే కూర్చుని, మానిటర్‌లో షాట్‌ను చూస్తున్న చిరంజీవి ఫొటో ఒకటి బయటకు వచ్చి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలా రోజుల తర్వాత అన్నదమ్ములు ఇద్దరూ ఇలా ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో మెగా అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో పవన్ నిజ జీవితంలో చేసిన ఓ సంచలన సన్నివేశాన్ని దర్శకుడు హరీశ్ శంకర్ రీక్రియేట్ చేస్తున్నట్టు సమాచారం. గతంలో ఓ సందర్భంలో పవన్ కారు టాప్‌పై కూర్చుని ప్రయాణించిన వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే సీన్‌ను సినిమాలో పెట్టాలని దర్శకుడు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సీన్ కనుక సినిమాలో ఉంటే థియేటర్లలో అభిమానులతో ఈలలు పడటం ఖాయమని అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# తీవ్ర ఆర్థిక సమస్యలతో ఉన్న సినీ నటి పాకీజాకు పవన్ కల్యాణ్ అండ



ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో తన నటనతో గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సీనియర్ నటి వాసుకి (పాకీజా)కి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఆమె దీనస్థితి గురించి తెలుసుకుని చలించిపోయిన ఆయన, తక్షణ సాయంగా రూ. 2 లక్షలు అందజేశారు. ఈరోజు అమరావతిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. పవన్ కల్యాణ్ తరఫున ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కలిసి నటి వాసుకికి రూ. 2 లక్షల చెక్కును అందించారు. ఇటీవల వాసుకి తన ఆర్థిక, అనారోగ్య సమస్యలను వివరిస్తూ, సాయం చేయాలని కోరుతూ విడుదల చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వీడియోలు పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా నటి వాసుకి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనకు అండగా నిలిచిన పవన్ కల్యాణ్‌కు ఆమె కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. "చిన్నవాడైనా పవన్ కల్యాణ్ ఎదురుగా ఉంటే ఆయన కాళ్లు మొక్కుతాను. నా కష్టాన్ని అర్థం చేసుకుని ఆదుకున్నారు. ఆయన కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఆమె పేర్కొన్నారు. 1990వ దశకంలో పలు తెలుగు చిత్రాల్లో నటించిన వాసుకి, 'అసెంబ్లీ రౌడీ' సినిమాలో పోషించిన 'పాకీజా' పాత్రతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా, కాలక్రమేణా అవకాశాలు తగ్గిపోయి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జనసేన అధినేత ఆమెకు అండగా నిలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న 'తమ్ముడు' రిలీజ్ ట్రైలర్

యంగ్ హీరో నితిన్ నటిస్తున్న కొత్త చిత్రం 'తమ్ముడు'. 'వకీల్ సాబ్' ఫేమ్ శ్రీరామ్ వేణు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. జులై 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా సినిమా రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ ఆసక్తికరంగా ఉండి, అందరి దృష్టిని ఆకర్షిస్తూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ట్రైలర్‌ను చూస్తే, ఈ సినిమా కథ మొత్తం అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే బలమైన అనుబంధం చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. తన సోదరి చేత ఆప్యాయంగా




'తమ్ముడు' అని పిలిపించుకోవాలని ఆరాటపడే యువకుడి పాత్రలో నితిన్ కనిపించారు. ఆ ఒక్క పిలుపు కోసం ఎంతటి సాహసానికైనా సిద్ధపడే పాత్రలో ఆయన నటన ఆకట్టుకునేలా ఉంది. భావోద్వేగభరితమైన సన్నివేశాలతో పాటు, యాక్షన్ అంశాలు కూడా సినిమాలో ఉన్నట్లు ట్రైలర్‌లో చూపించారు. ఈ చిత్రంలో నితిన్‌కు జోడీగా 'కాంతార' ఫేమ్ సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ నటిస్తున్నారు. చాలా కాలం తర్వాత సీనియర్ నటి లయ ఈ సినిమాతో రీఎంట్రీ ఇస్తూ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.



# సంగీతమే ప్రధానంగా ప్రేమకథ

వరలక్ష్మీ పప్పుల సమర్పణలో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు. సంగీతమే ప్రధానంగా సాగే ఈ ప్రేమకథలో వచ్చే సన్నివేశాలు చాలా ఆసక్తికరం గా, నెక్స్ ఏం జరుగుతుందో అనే సస్పెన్స్‌తో దర్శకుడు భాను ఈ సినిమాను రూపొందించారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు భీమ్స్, దర్శకులు అశోక్.జి, అనుదీప్ కె.వి, భాను బోగవరుపు, కాసర్ల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబిఎమ్ మెగా మ్యూజిక్ ఆడియో కంపెనీ ను లాంచ్ చేయడం విశేషం. ఈ సందర్భంగా నిర్మాత కనకదుర్గారావు పప్పుల మాట్లాడుతూ "అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది. ప్రేలో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్ తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భా ను"అని అన్నారు. దర్శకుడు భాను మాట్లాడుతూ "ఎన్నో చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించిన సాత్విక్ వర్మ ప్రేమిస్తున్నా సినిమాతో హీరోగా లాంచ్ అవుతున్నారు. అలాగే తెలుగమ్మాయి ప్రీతి నేహా హీరోయిన్ గా పరిచయం అవుతోంది. ఇద్దరూ పోటీపడి బాగా నటించారు"అని తెలిపారు.

# యంగ్ హీరో కోసం విదేశీ స్టంట్ మాస్టర్లు!

యంగ్ హీరో తేజ సజ్జా కథాయాకుడిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో భారీ పీరియాడిక్ చిత్రం 'మిరాయ్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు భారీగా ఏర్ప డ్డాయి. %-%హనుమాన్%-% తర్వాత తేజ పాన్ ఇండియాలో మరో బ్లాసర్ట్ కొడతాడనే అంచనాలు రెట్టింపు అవుతు న్నాయి. చెడు కారణంగా మంచి తనానికి ముప్పు వాటిల్లినప్పుడు దారి చూపించే ఓ ఆయుధం పుడుతుంది. యుగాల క్రితం అవరించిన ఓ ఆ ఆయుధమే మిరాయ్ కాన్సెప్ట్ గా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో జరుగుతోంది. తేజ సజ్జాపై కీలకమైన యాక్షణ్ సన్నివేశాలను చిత్రీక రిస్తున్నారు. దీనిలో బాగంగా టాలీవుడ్-హాలీవుడ్ స్టంట్ మాస్టర్లు కలిసి పనిచేస్తున్నారు. నభాకాంత్, రాబిన్ సుబ్బుతో పాటు విదేశీ స్టంట్ మాస్టర్ల ఆధ్యర్యంలో ఈ భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇందులో కొన్ని సాహసోపేతమన సన్నివేశాల విషయంలోనే తేజ ఎక్కడా వెనక్కి తగ్గకుండా పాల్గొంటు న్నాడు. ఈ ఫైట్ సీన్ కోసం స్టంట్ మాస్టర్ల ఆధ్వర్యంలో కొంత ముందస్తు శిక్షణ కూడా తీసుకున్నాడుట. ట్రైనింగ్ అనంతరమే ఆ సన్నివేశాలు పూర్తి చేస్తున్నాడు. బాడీ లుక్ పరంగానూ తేజ మార్పులు తీసుకొ చ్చాడు. మునుపటి చిత్రం కంటే కాస్త బరువు పెరిగి మళ్లీ స్లిమ్ లుక్ లోకి మారాడు. తేజకు విలన్ గా మంచు మనోజ్ నటిస్తున్నాడు. సినిమాలో ఈ పాత్ర కూడా చాలా బలంగా ఉంటుందని ప్రచార చిత్రాలతో అర్ధమవుతుంది. ప్రతి నాయకుడి ఆహార్యంలో మనోజ్ పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాడు. హీరో ను మంచిని ఎలివేషన్ మిరాయ్ రూపంలో మనోజ్ కు



# జూలై 3న రామాయణం డి-డే



రణబీర్ కపూర్ -సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న %-%రామాయణం-1%-% 2025-26 మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటి. నితీష్ తివారీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కొంతకాలంగా నితీష్ బృందం ప్రచార కార్యక్రమాల పరంగా స్థబ్ధుగా ఉండటంతో అభిమానుల్లో నీరసం అలుముకుంది. అయితే తాజా సమాచారం మేరకు %-%రామాయణం%-% అధికారిక టైటిల్, లోగోని జూలై 3న డిజిటల్‌గా ఆవిష్కరిస్తారని తెలిసింది. పింక్‌విల్లా వివరాల ప్రకారం.. రామాయణం లోగో లాంచ్ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కి అధికారిక ప్రకటనగా భావించవచ్చు. ఇప్పటికే తారాగణం సహా ఇతర వివరాలు వెల్లడయ్యాయి. టైటిల్ టీజర్ రాకతో ప్రాజెక్ట్ విజువల్ గ్రాండియారిటీపై మరింత స్పష్టత వస్తుంది. టీజర్ ఇప్పటికే సిద్ధమైందని తెలుస్తోంది. దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ టీజర్, నితీష్ తివారీ రూపొందించిన గ్రాండ్ పౌరాణిక విశ్వంలోకి స్నీక్ పీక్ గా భావించాలి. అయితే ఈ సినిమా ఇంకా థియేటర్లలోకి రావడానికి ఏడాదిన్నర సమయం మాత్రమే ఉన్నందున, నిర్మాతలు విడుదలను వాయిదా వేస్తున్నారు. ఈ సినిమాను రెండు భాగాలుగా చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. మొదటి భాగం 2026 దీపావళికి , రెండవ భాగం 2027 దీపావళికి విడుదలవుతాయి. భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని నేటి అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటూ తెరపై అద్భుతంగా ఆవిష్కరించే ప్రయత్నమిదని అంతా భావిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే, రావణుడిగా యష్, హనుమంతుడిగా సన్నీడియోల్ నటించారు.




# 'థాంక్యూ డియర్' టీజర్ విడుదల

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ కుమార్ రచన, దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రల్లో నటించారు. కాగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ రియల్ స్టార్ శ్రీహరి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా హీరోయిన్లుగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరో ధనుష్ రఘుమూర్తి మాట్లాడుతూ డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక్ మా సినిమా టీజర్‌ను లాంచ్ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613